సెప్టంబరు 06, 2002

# "విదేశాల్లోని సమీప బంధువుల నుండి తీసుకొనే ఋణాలు ఇకపై సరళీకృతం"

భారతీయ రిజర్వు బ్యాంకు విదేశీ మారక ద్రవ్య నిబంధనలను క్రమంగా సరళీకృతం చేసే చర్యలను తీసుకొంటూనే ఉంది.

ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం, భారతీయ పౌరులు 250000 అమెరికన్ డాలర్ల వరకూ, వడ్డీ లేని, ఏడు సంవత్సరాల వరకూ చెల్లించనవసరం లేని ఋణాలను విదేశాల్లో ఉండే తమ సమీప బంధువుల నుండి పొందవచ్చును. ఈ విషయంలో బ్యాంకుకు అందిన విజ్ఞప్తుల దృష్ట్యా, తిరిగి చెల్లించవలసిన కనీస కాలవ్యవధిని 7 సంవత్సరాల నుండి ఒక సంవత్సరానికి తగ్గించాలని నిర్ణయించడం జరిగింది. దీనిప్రకారం, భారతీయ పౌరులు ఇకపై, తమ సమీప బంధువుల నుండి వడ్డీ లేని, ఒక సంవత్సరం తర్వాత చెల్లించగల ఋణాన్ని 2,50,000 అమెరికన్ డాలర్ల వరకు తీసుకోవచ్చును.

ఈ విషయంలో, ప్రస్తుత నిబంధనలను సవరిస్తూ అధికార ప్రకటన వెలువడే లోపు, రిజర్వు బ్యాంకు కార్యాలయాలు, దీని నిమిత్తమై అందిన దరఖాస్తులపై సత్వరం స్పందిస్తాయి.

అల్పనా కిల్లావాలా
జనరల్ మేనేజరు

పత్రికా ప్రకటన 2002-2003/266